నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

ఆదివారం 8 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 8, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12




నిర్మల్ అర్బన్ : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

## మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

- అభివృద్ధి చేసే పార్టీకే పట్టం కట్టండి..
- మన పథకాలను మహారాష్ట్రవాసులు కావాలంటున్నారు..
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- నిర్మల్ పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ

.. వివరాలు 8లో

# పదికి పది గెలుస్తాం

**కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే దొరకని పరిస్థితి ఉంది..**



చెన్నూర్ రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి హరీశ్ రావు

మధ్య పేజీలో



మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన రోడ్డు షోకు తరలివచ్చిన అశేషజనం(డ్రోన్ చిత్రం)

- మూడోసారి గెలిచేది కేసీఆర్.. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం
- కార్యకర్తలు, రైతులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం
- మంచిర్యాలలో దివాకరన్నను, చెన్నూర్‌లో బాల్క సుమన్‌ను గెలిపించండి..
- రోడ్ షో, సభలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- మంచిర్యాలలోని పడ్తనపల్లి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి
- చెన్నూర్‌లో రూ.55 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**'పూర్వ ఆదిలాబాద్ జిల్లాలోని** పది అసెంబ్లీ స్థానాల్లో పక్కాగా విజయఢంకా మోగిస్తాం. ఇవాళ ఎవరు అవునన్నా.. కాదన్నా.. మళ్ల మూడోసారి గెలిచేది కేసీఆరే, మళ్లీ వచ్చే గవర్నమెంట్ బీఆర్ఎస్సే. చెన్నూర్‌లో తమ్ముడు బాల్క సుమన్, మంచిర్యాలలో దివాకరన్న గెలుపు తథ్యం. అభివృద్ధి యజ్ఞం ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను తప్పకుండా గెలిపించుకోవాలి..' అని వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీశ్‌రావు ఉద్ఘాటించారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా శనివారం హాజీపూర్ మండలంలోని రూ.85 కోట్ల పడ్తనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు, రూ.3 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ పనులకు భూమిపూజ చేశారు. చెన్నూర్ పట్టణంలోని 50 పడకల ఆసుపత్రిని ప్రారంభించారు. సుమారు రూ.55 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షో, బహిరంగ సభల్లో ప్రసంగించారు. తెలంగాణను 2004-2014 దాకా కాంగ్రెస్ పాలించిందని, అభివృద్ధి చేసింది శూన్యమని, మళ్లీ కాంగ్రెస్‌ను గెలిపించుకుంటే అథోగతి కావాల్సి వసుందని పేర్కొన్నారు. *- మంచిర్యాల, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*




నూతన మండలంగా ఏర్పడిన బీరవెల్లి

## ఇక బీరవెల్లి మండలం

- తీరిన దశాబ్దాల కల
- తొమ్మిది గ్రామాలతో ఏర్పాటు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- సీఎం కేసీఆర్, మంత్రి అల్లోలకు కృతజ్ఞతలు

..2లో

## కాంగ్రెస్‌లో సీట్ల పంచాయితీ

**గాంధీభవన్ ఎదుట ఆదిలాబాద్ నియోజకవర్గ నాయకుల ధర్నా**

- 'కంది'కి టికెట్ ఇవ్వద్దంటూ ప్రత్యర్థివర్గం నిరసన
- ఆయనకు ఇస్తే గెలిపించబోమని స్పష్టం
- జెండామోసిన వారికే టికెటివ్వాలి: డీసీసీ అధ్యక్షుడు
- అయోమయంలో కార్యకర్తలు

.. వివరాలు 2లో



గాంధీ భవన్ ఎదుట నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**కాంగ్రెస్ పార్టీలో** అప్పుడే సీట్ల లొల్లి మొదలైంది. ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఆ పార్టీ నేతల మధ్య వర్గపోరు తీవ్రమైంది. టికెట్ 'కంది'కి ఇవ్వొద్దంటూ ప్రత్యర్థి వర్గం హైదరాబాద్‌లోని గాంధీ భవన్ ఎదుట శనివారం ఆందోళనకు దిగింది. ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండాను మోస్తున్నవారిని కాదని, ఆయనకు ఇస్తే గెలిపించబోమని స్పష్టం చేసింది. ఇక ఇరువర్గాలు ఎవరికి వారే టికెట్ల కోసం ప్రయత్నాలు చేస్తుండగా, వీరి మధ్య గ్రూపు తగాదాలతో కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. *-ఆదిలాబాద్, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ)*